
# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

బుధవారం 4 సెప్టెంబర్ 2024 పేజీలు 8


పత్తికుంట చెరువు ఎఫ్‌టీఎల్ కోఆర్డినేట్స్‌తో మ్యాప్..

# బాచుపల్లి "ఎస్ఆర్" కళాశాల సీజ్

## 13-23 ఎకరాల పత్తికుంట చెరువులో..!
## 4 ఎకరాలు ఆక్రమించి దర్జాగా కబ్జా..!








నిర్మాణ సంబంధిత అధికారుల్లో "పెను మార్పులే" చోటు చేసుకుంటున్నాయని చెప్పవచ్చు.. అక్రమార్కులతో జతకట్టిన ఆరుగురు అధికారులపై మొట్టమొదటి సారిగా ఈ మధ్యనే "హైడ్రా" కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ సిఫార్సులతో..! సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి కేసులు నమోదు చేసిన ఘటనతో..! రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు అప్రమత్తం అయ్యారని తెలుస్తోంది..వీరిలో పలు మార్పులు సంభవించినట్లు స్పష్టమవుతుంది.. గతంలో అధికారుల సహకారానికి బాచుపల్లి "ఎస్ఆర్ కళాశాల" ఒక ఉదాహరణగా చెప్పవచ్చు.. ఒక్క నిజాంపేట్ కార్పోరేషన్ పరిధిలోనే బీజేపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదులు, పత్రికల్లో వార్తా కథనాలు కోకొల్లలు..! అయినప్పటికీ ఏ ఒక్క శాఖలకు చెందిన అధికారి, నిర్లక్ష్య వైఖరి అవలంబించి పట్టించుకోలేదు.. "ఆపరేషన్ హైడ్రా" ఎంట్రీతో చెరువుల కబ్జాలకు, నగరవ్యాప్తంగా ఎక్కడికక్కడ ఆయా ప్రాంతాల్లో హైడ్రా ఆదేశాలతో రెవెన్యూ, మున్సిపల్ నోటీసులు, కూల్చివేతలు కొనసాగుతున్నది చూస్తున్నాం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్

-2లో

- గతంలోనే గుడ్డిగా నిర్మాణ అనుమతులు జారీచేసిన సంబంధిత అధికారులు..
- స్థానికుల ఫిర్యాదుతో 2021లోనే రెవెన్యూ అధికారులు సీజ్ చేసి, నోటీసులు జారీ..
- సిఫార్సుల ప్రజాప్రతినిధి పలుకుబడితో నాడు 'సీజర్' తొలగించి..! నోటీసులు బుట్ట దాఖలు..!
- గత ప్రభుత్వం అమలు చేసిన 2019 మున్సిపల్ చట్టాన్ని ఏనాడు అమలు చేయని అధికారులు..
- తాజాగా అధికారులపై "హైడ్రా" కేసుల నమోదుకి..! అప్రమత్తం అవుతున్నారని ఆరోపణలు..?
- అధికారుల తప్పిదాలకు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనున్నదా..?
- వినాయక చవితి పండుగ పేరుతో.. సెలవులు ప్రకటించారని అంటున్న విద్యార్థులు..
- చెరువు కబ్జా, సీజ్ చేసిన విషయాన్ని ఎస్ఆర్ కళాశాల దాచిపెట్టడంలో ఆంతర్యం..

# బహుదూర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ గౌతమ్..



- కలెక్టర్‌కి పువ్వును అందిస్తున్న చిన్నారి..
- అంగన్‌వాడీ కేంద్రాలు.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..
- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతమ్..

-3లో

# జిల్లాల్లో హైడ్రా తరహా వ్యవస్థ...
## చెరువులు,కుంటల ఆక్రమణల లిస్ట్ తీయండి

హైదరాబాద్ పెన్ పవర్:జిల్లాల్లో కూడా చెరువులు,కుంటలు కబ్జాలపై నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. హైడ్రా తరహా వ్యవస్థలను జిల్లాల్లో ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కబ్జాలకు పాల్పడింది ఎంతటి వాళ్లైనా వదిలిపెట్టవద్దని సూచించారు. కోర్టుల నుంచి అనుమతులు తీసుకుని ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో కాలువలను కూడా వదల్లేదని.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

-4లో



# బాచుపల్లి "ఎస్ఆర్" కళాశాల సీజ్..


బాచుపల్లిలో సీజ్ చేసిన ఎస్ఆర్ కళాశాల భవనం..




## కనీస అవగాహన లేక కాసుల కక్కుర్తితో అనుమతులు..

బాచుపల్లి ఎస్ఆర్ కళాశాల సీజ్ అనంతరం కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.. మరోవైపుఅధికారుల అవినీతికి అద్దం పడుతుంది..అటు విద్యాశాఖ లోనూ, ఇటు నిర్మాణ అనుమతుల్లోనూ తప్పుడు అధికారుల చేతివాటానికి నిదర్శనంగా నిలుస్తుంది.. అధికారుల తప్పిదానికి విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.. ఎస్ఆర్ బాయ్స్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల యాజమాన్యం సరైన స్థలాన్ని ఎంచు కోకుండా కక్కుర్తితో చెరువులో నిర్మాణం ఎంపిక చేసుకున్నారు.. బాచుపల్లిలో పత్తికుంట చెరువును ఆక్రమించారని తెలిసిన నీటిపారుదల శాఖ నిర్లక్ష్యం.. నేడు,కళాశాల సీజ్ చేయడానికి ప్రధానకారణం.. కళాశాల బిల్డింగ్ సెల్లార్ లోకి భారీగా వరద నీరు చేరడం కూడా గుట్టు రట్టైందని చర్చించుకుంటున్నారు.. స్థానికుల ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం, విద్యార్థులకు ప్రమాదం జరగక ముందే, అధికారులు అప్రమత్తమై సీజ్ చేశారని తెలుస్తోంది..

## "హైడ్రా"తో అధికార యంత్రాంగంలో మార్పులు..

బాచుపల్లి ఎస్ఆర్ జూనియర్ కళాశాల సీజ్ వ్యవహారం(2021లో) పాతదే అయినప్పటికీ.. అప్పట్లో ఎవరి మాటా వినని సీతయ్యలే అధికంగా ఉండేవారు.. అందుకే చెరువులు, కట్టుకాలువలు, కుంటలు, ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలు చేసినా పట్టించుకోలేదు.. అప్పటి ఆక్రమణలతో చెరువులో నిర్మాణాలపై "హైడ్రా" చర్యలు చేపట్టాల్సిన దుస్థితి నెలకొంది.. లేక్ వ్యూల పేరుతో ఒకరు, పట్టాభూమి నెపంతో మరొకరు ఇలా చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ స్థలాలే లక్ష్యంగా కబ్జాలకు తెరలేపి..! అధికారులకు కాసులను ఎరగా వేసి అధికార వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు..నాడు చర్యలు ఎందుకు చేపట్టలేదు..? తెలంగాణ రాష్ట్రంలో అధికార యంత్రాంగం గత పదేళ్ళుగా లేదా..? ఉన్నతాధికారులు లేరా..? ఆ ఒక్క పార్టీ నేతలకు తప్పు..! ఎవరికైనా, ఎవరైనా అధికారులు స్పందించారా..? పాలకులు సరైనోళ్ళు ఉంటే పరిపాలనా సౌలభ్యం సవ్యంగానే ఉంటుంది.. అదే ఇప్పుడు "హైడ్రా" రూపంలో వచ్చింది.. ఇప్పుడు ఫిర్యాదు చేసేవారు
సామాన్యులా..? ధనికులా అన్న తారతమ్యం లేకుండా మరుక్షణమే హైడ్రా రంగంలోకి దిగుతుంది.. హైడ్రా ఆలోచనే లేకపోతే తెలంగాణ ప్రజల పరిస్థితి.. చెరువులు ప్రభుత్వ భూముల పరిరక్షణ ఎమయ్యేది తలుచుకుంటేనే గుండెల్లో ప్రకంపనలు పుడుతున్నాయి..

- మొదటి పేజి తరువాయి

హైడ్రా బుల్డోజర్ల శబ్దం వింటేనే ఇప్పుడు అక్రమార్కులు ఉలిక్కి పడుతున్నారు.. అధికారులు అప్రమత్తం అవుతున్నారు.. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే.. చట్టం తనపని తాను చేసుకు పోతుందనే నానుడికి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దశాబ్ద కాలం తర్వాత కొందరు నేతలకు, అక్రమార్కులకు, అధికారులకు అర్థం తెలిసొచ్చిందని చెప్పక తప్పదు.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి ఎస్ఆర్ జూనియర్ బాలుర రెసిడెన్షియల్ కళాశాలను..! మంగళవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేసి నోటీసులు జారీచేశారు.. బాచుపల్లి గ్రామ పరిధిలోని పత్తికుంట చెరువును సుమారు 4 ఎకరాలు ఆక్రమించి దర్జాగా కబ్జా చేసినట్లు బీజేపీ నేత ఆకుల సతీష్ మీడియాతో ప్రస్తావించారు.. మొత్తం చెరువులోనే నిర్మించారని ఆరోపించారు.. బాచుపల్లి సర్వే నెం:283లోని పత్తికుంట చెరువు 13-23 ఎకరాల విస్తీర్ణంలో ఉందని.. హెచ్ఎండిఏ లేక్స్‌లో గుర్తింపు పొందిన ఈ పత్తికుంట చెరువు నాలుగు ఎకరాలు కబ్జాకు గురైందని..! 2021 లోనే సదరు భవనాన్ని, స్థానికుల ఫిర్యాదుతో రెవెన్యూ అధికారులు సీజ్ చేసి నోటీసులు అందజేశారు.. అప్పటికే కొత్త మున్సిపల్ చట్టం 2019 అమలులోనే ఉంది.. చట్టాన్ని అమలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో చట్టాలను నిర్వీర్యం చేస్తూ..! సీజర్‌లను, నోటీసులను లెక్కపెట్టలేదని సతీష్ ఆరోపించారు..దాని ఫలితమే నాడు ఓ ప్రజాప్రతినిధి సిఫార్సులతో ఎస్ఆర్ కళాశాల భవనానికి ఉన్న సీజర్ తొలగించి, నోటీసులు బుట్ట దాఖలు చేశారు.. తాజాగా "హైడ్రా" చేపడుతున్న చర్యలు.. కేసుల నమోదుతోనే అధికారులు అప్రమత్తం అయ్యారని చర్చనీయాంశంగా మారింది.. తక్షణమే చెరువులో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి చెరువును పునరుద్దరించాలని బీజేపీ నేత ఆకుల సతీష్ తెలిపారు..

# సీజనల్ వ్యాధులపై కళా బృందంచే అవగాహన

**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 3** పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాబృందంచే అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలపై మండలం కేంద్రాలలోని మున్సిపల్ పట్టణ పరిధిలో తెలంగాణ సాంస్కృతిక కళా బృంద సభ్యులు అభివృద్ధి సంక్షేమ పథకాలు, మాదక ద్రవ్య నిషేధం సీజనల్ వ్యాధులు జాగ్రత్తలు, స్వచ్ఛధనం-పచ్చదనం, మహిళలకు ఉచిత బస్సు, రైతు రుణాల మాఫీ, గృహ జ్యోతి 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ , మహిళా శక్తి, పది లక్షల ఆరోగ్య భీమా, చేయుత రూ .4 వేల నెలసరి పించన్ మొదలగు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పై కళా బృంద కళా పాటల రూపం లో ప్రజలలో అవగాహనా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభత పాటించాలని, చెత్తను ఆరుబయట వేయకుండా చెత్త ఆటోలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి, మున్సిపల్ మేనేజర్ ఎ. వెంకటేశం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, మహిళా సంఘాల ఆర్ పి లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బహుదూర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ గౌతమ్..







- కలెక్టర్‌కి పువ్వును అందిస్తున్న చిన్నారి..
- అంగన్‌వాడీ కేంద్రాలు.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ..
- దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ గౌతమ్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, సెప్టెంబర్ 3:** అంగన్ వాడీ కేంద్రాలలో చిన్నారులు ఆడుకుంటూ నేర్చుకునేలా పజిల్ గేమ్స్, ఆటలు ఉండేలా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు.. మంగళవారం దుండిగల్, బహదూర్ పల్లిలోని అంగన్ వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా అంగన్‌వాడీ సెంటర్‌లను పరిశీలించి, ఎంత మంది పిల్లలు ఉన్నారు, వారి వయసు, బరువు ఎంత ఉన్నారని టీచర్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హెలబలహీనంగా ఉన్న పిల్లల బరువు చూసి వారికి పౌష్టికాహారంతో పాటు దగ్గరగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించి వారికి అవసరమైన మందులు అందించాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించే ఆహారం, గుడ్లు కలెక్టర్ పరీక్షించారు. మెనూచార్ట్ ప్రకారం పిల్లలకు పరిశుభ్రమైన, రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ తెలిపారు.. పిల్లలు కలెక్టర్‌కు పువ్వులు అందించి రైమ్స్ పాడి వినిపించారు.. ఈ పర్యటనలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, సిడిపిఓ శారద, సూపర్ వైజర్లు,హితోదితరులు పాల్గొన్నారు..



# మామపై కత్తితో అల్లుడు దాడి

## అదనపు కట్నం ఇవ్వాలంటూ మామను పొడిచిన ఘటన





**మేడ్చల్ జిల్లా బ్యూరో పెన్ పవర్ సెప్టెంబర్ 3**
కట్నం డబ్బులు ఇవ్వాలంటూ మామపై అల్లుడు కత్తితో దాడి చేశాడు. ఈ ఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం... నాగారం మున్సిపాలిటీలోని రామలింగేశ్వరకాలనీలో అశోక్ కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. అశోక్ అల్లుడైన పత్తి యాదగిరి (24) మామ అశోక్ ఇంటికి మద్యం మత్తులో సోమవారం రాత్రి వచ్చాడు. కట్నం డబ్బులు ఇవ్వాలని అడుగుతూ మామ అశోక్ తో గొడవపడి తన వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో అశోక్ కడుపులో పొడిచాడు. వెంటనే అశోక్ ను హాస్పిటల్ కు తరలించారు. ఈ మేరకు కుటుంబసభ్యులు పత్తి యాదగిరిపై పోలీస్టే స్టేషన్లో ఫిర్యాదు చేశారు. యాదగిరిపై హత్యాయత్నం కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు

# ఉచిత ఆధార్ అప్డేట్ గడువు పెంచారు..డోంట్ మిస్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డులను 10 సంవత్సరాల కొకసారి అప్డేట్ చేసుకోవాలని ఇటీవల భారత ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. అయితే ఆధార్ అప్డేట్ కోసం గడువును మరోసారి పెంచింది. సెప్టెంబర్ 14 వరకు ఉచితంగా ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవచ్చని తెలిపింది. అయితే ఆధార్ అప్డేట్ కోసం ఇదే చివరి అవకాశం కావచ్చు. గతేడాది, ఈ సంవత్సరం కూడా అనేక సార్లు గడువును పెంచింది. తదుపరి పొడిగింపుపై ఎటువంటి ప్రకటన చేయలేదు. కాబట్టి ఆధార్ ఇంకా అప్డేట్ చేసుకోని వారు అప్డేట్ చేసుకోవాలి. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ రెగ్యులేషన్స్ 2016 ప్రకారం.. వ్యక్తులు తమ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ తేదీ నుంచి ప్రతి పది సంవత్సరాలకు వారి %ూా× , ూూా% పత్రాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. ఇది 5 నుంచి 15 సంవత్సరాల వయస్సులో వారి పిల్లల బ్లూ ఆధార్ కార్డ్‌పై బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేయడానికి కూడా వర్తిస్తుంది.

# జిల్లాల్లో హైడ్రా తరహా వ్యవస్థ... చెరువులు,కుంటల ఆక్రమణల లిస్ట్ తీయండి

- మొదటి పేజి తరువాయి

ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చాయి.. వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించానన్నారు రేవంత్.

పదేళ్లలో కేసీఆర్ ఒక్కనాడు పరామర్శించలేదు

మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మంత్రులతో కలిసి అధికారులతో వరదలపై రివ్యూ చేశారు సీఎం రేవంత్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. అసలు ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకుడు ఉన్నారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు వరదలు వస్తే ఏనాడు బాధితులను పరామ ర్శించలేదని విమర్శించారు.మాసాయిపేటలో చిన్నారు లు చనిపోతే కూడా పరామర్శించలేదని మండిపడ్డారు. అమెరికాలో ఉండి కూడా కేటీఆర్ మంత్రులపై విమర్శలు చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు, మం త్రులు నాలుగు రోజులుగా వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని చెప్పారు. కష్టాల్లో ఉన్న ప్రజలను స్వచ్ఛంధ సంస్థలు ఆదుకోవాలని సూచించారు.

**కబ్జా చేసిన వాళ్లను వదలకండి**





వరదలకు ప్రాణ నష్టం తనను కలచివేసిందన్నారు రేవంత్ రెడ్డి. చెరువులు కబ్జాలు చేయడం దారుణమైన నేరమన్నారు. ప్రకృతి మీద మనం దాడి చేస్తే..అది మన మీద దాడి చేస్తదని హెచ్చరించారు. చెరువులు, కుంటలు కబ్జాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆక్రమణలకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు రేవంత్. ఆక్రమణలకు ఫుల్ స్టాప్ పెట్టాల్సిందేనన్నారు. అందుకే ఎంత ఒత్తిడి వచ్చినా హైడ్రా వెనక్కి తగ్గకుండా పని చేస్తుందన్నారు రేవంత్.

**జిల్లాలో 30 వేల ఎకరాల్లో పంట నష్టం**

వరదలతో ప్రభుత్వ,ప్రవేట్ ఆస్తులు దెబ్బతిన్నాయన్నారు సీఎం రేవంత్. ఆఫీసర్లు అలర్ట్ గా ఉన్నా జరగాల్సిన నష్టం జరిగిందన్నారు. ఎప్పటికప్పుడు,అధికారులు, కలెక్టర్లతో మాట్లాడామని చెప్పారు. మహబూబాబాద్ లో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. సహాయక చర్యలు చేపట్టడంతో తక్కువ నష్టం జరిగిందని వెల్లడించారు. చనిపోయిన బాధితులకు రూ.5లక్షలు తక్షణమే అందివ్వాలని ఆదేశించారు. పశువులు చనిపోతే రూ.50 వేలు..మేకలు చనిపోతే 5 వేలు ఇవ్వాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లాలో 30 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వెల్లడించారు. బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి ప్రతి ఎకరాలకు రూ.10 వేల సాయం అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదలకు రూ.5438 కోట్ల నష్టం జరిగినట్లు తాత్కాలిక అంచనా వేశామన్నారు రేవంత్. జాతీయ విపత్తుగా ప్రకటించి.. కేంద్ర ప్రభుత్వం వెంటనే 2 వేల కోట్ల తక్షణమే రిలీజ్ చేయాలని కోరారు. మోదీ తెలంగాణకు వచ్చిన జరిగిన నష్టాన్ని చూడాలన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ.. ఉద్యోగుల ఉదారత..

- వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం..
- మానవత్వం చాటుకున్న.. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి..
- సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత..



తెలంగాణ ఉద్యోగుల నుండి 130 కోట్ల సహాయనిధి పత్రాలను అందుకున్న సీఎం రేవంత్‌రెడ్డి..



ఉద్యోగుల ఉదారతను ప్రశంసిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి..

**హైదరాబాద్, పెన్ పవర్, సెప్టెంబర్ 3:**భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందజేశారు.. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు మంగళవారం మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీ అభినందించారు. “వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ప్రతీక. మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను అంటూ, త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతానని” సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొనియాడారు.. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## మున్నేరు బాధితులను ఓదార్చిన డిప్యూటీ సీఎం భట్టి



**హైదరాబాద్ పెన్ పవర్:**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో పర్యటించారు. న్యూలక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లో మున్నేరు వరద ముంపు ప్రాంతాలను భట్టీ పరిశీలించారు. న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వరదనీరు వచ్చిన ఇళ్లను పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పారు. పండ్రేగుపల్లిలో మున్నేరు కరకట్ట తెగి వరద నీటిలో మునిగిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని, పంటపొలాలను సందర్శించారు. అదే గ్రామంలో వర్షాలకు దెబ్బతిని కూలిపోయిన వజీర్ పాషా రేకుల ఇంటిని పరిశీలించి బాధితులకు అండగా ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా నిచ్చారు. వరద ముంపు బాధితులకు తక్షణ సాయం కింద నిత్యవసర సరుకులను అందజేయాలని తహసీల్దార్ కరుణాకర్ రెడ్డిని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టం వివరాలు అందించాలని మండల వ్యవసాయ అధికారిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

## నీ దగ్గరికే అధికారులను పంపిస్తా..పువ్వాడ ఆక్రమణలు కూల్చెయ్.. హరీశ్ కు సీఎం రేవంత్ సవాల్..



**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ మంత్రి హరీష్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆక్రమించుకున్న కాలువలను తొలగించాలని ఖమ్మంలో డిమాండ్ చేయగలరా? అని ప్రశ్నించారు. ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేస్తే.. తానే హరీశ్ దగ్గరికి అధికారులను పంపిస్తానని చెప్పారు రేవంత్ . గతంలో హరీశ్ రావు ఇరిగేషన్ మినిస్టర్ గా పనిచేశారు.. రాష్ట్రంపై పూర్తి అవగాహన ఉంది.. పువ్వాడ అజయ్ కుమార్ అక్రమాలను తొలగించడానికి చిత్తశుద్ధితో సహకరిస్తారా?. ఈ ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పండి.. తర్వాతే మా చిత్తశుద్ధిని ప్రశ్నించండి..అంటూ హరీశ్ రావ్ కు రేవంత్ సవాల్ విసిరారు.

మహబూబాబాద్ జిల్లాలో వరదలపై అధికారులతో రివ్యూ చేసిన రేవంత్.. జిల్లాలో 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు చెప్పారు.వరదలకు నలుగురు చనిపోవడం బాధాకరమన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇవ్వాలని..చనిపోయిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5లక్షలు తక్షణమే అందివ్వాలని కలెక్టర్ ను ఆదేశించారు రేవంత్. పశువులకు 50 వేలు..మేకలకు 5 వేలు ఇవ్వాలని చెప్పారు.

# కేటీఆర్, హరీశ్ రావు క్లిష్ట పరిస్థితుల్లో రాజకీయం చేయవద్దు

### జనాలు తిరగబడి చెప్పులతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరిక

### ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అహర్నిషలు పని చేస్తుందన్న ఎమ్మెల్యే

### వర్షాలపై ప్రధాని మోదీకి రేవంత్ రెడ్డి లేఖ రాశారని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో భారీ వర్షాలు, వరద ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయం చేయవద్దని ఏఐసీసీ కార్యదర్శి, ఎమ్మెల్యే సంపత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కేటీఆర్, హరీశ్ రావు రాజకీయ లబ్ధి కోసం విచక్షణ లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. జనాలు తిరగబడి చెప్పులతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు.

ఆయన హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ కార్యకర్తలు అహర్నిషలు పని చేస్తున్నారన్నారు. విపత్తుల్లో బీఆర్ఎస్ నేతలు రాజకీయాలు చేస్తూ, ఫొటోలకు పోజులు ఇవ్వడాన్ని తెలంగాణ సమాజం హర్షించదన్నారు. వర్షాలపై ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారని గుర్తుచేశారు. కేంద్రం పెద్దమనసుతో రాష్ట్రానికి నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధాని మోదీ 11 ఏళ్లుగా భారతదేశ మూల సూత్రాలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని విమర్శించారు. మోదీ నియంతృత్వ చర్యలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ ఎలాంటి కార్యాచరణ చేపట్టాలనే విషయంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఆరు నెలలకు ఒకసారి రాష్ట్ర రాజకీయాలపై సమీక్ష చేస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని వెల్లడించారు. సంస్థాగతంగా పార్టీ బలోపేతం దిశగా విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు తెలిపారు.



# ప్రాణనష్టం తగ్గించగలిగాం: తెలంగాణలో వర్షాలు, వరదలపై రేవంత్ రెడ్డి

- మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయిందని వెల్లడి
- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామన్న సీఎం
- పంట నష్టం అంచనా వేసి పరిహారం చెల్లిస్తామన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:**భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పటికీ అధికారుల చర్యలతో ప్రాణనష్టం తగ్గించగలిగామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాల్లో వరదలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదయిందన్నారు.



మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించినట్లు తెలిపారు. పంట నష్టం అంచనా వేసి పరిహారం అందిస్తామన్నారు. నష్టపోయిన 3 తండాల వాసులకు ఇందిరమ్మ ఇళు ఇస్తామన్నారు. ఖమ్మంలో ఆక్రమణల వల్లే భారీ వరదలు వచ్చాయని ముఖ్యమంత్రి తెలిపారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ఎత్తు పెంపుపై ఇంజినీర్లతో చర్చిస్తామన్నారు. ఆక్రమణలను గుర్తించి తొలగిస్తామని స్పష్టం చేశారు. ఏడున్నర దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా 42 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందన్నారు.

# అమీన్పూర్ అక్రమాలపై రెవిన్యూ అధికారుల కొరడ

**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి జిల్లా అమీన్ పురా మండలంలో అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. ఐలాపూర్ గ్రామ పరిధిలోని ఆర్ఎస్ నెంబరు 119లో 20 ఎకరాల భూమి కోర్డు వివాదంలో ఉంది. అయితే కొంతమంది ఈ భూమిలో రియల్ వెంచర్ వేసేందుకు కార్యాచరణ రూపొందించి ప్లాట్లకు సరిహద్దు రాళ్లను వేశారు. సమాచారం అందుకున్న రెవిన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సరిహద్దు రాళ్లను తీసేసి నిర్మాణాలను కూల్చేశారు. అలాగే అమీన్ పుర



మున్సిపల్ పరిధిలోని 462 సర్వే నంబర్ లో ఫ్యూజియన్ స్కూల్ ఉన్న 17 గుంటల ప్రభుత్వ భూమి... అమీన్పూరు రోడ్డు పక్కన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి నిర్మించిన కమర్షియల్ శేటర్స్ ప్రభుత్వ భూమిలో ఉన్నందువలన వాటన్నిటినీ కూల్చి వేయడం జరుగుతుందన్నారు. ఈ ఆక్రమణలపై హైడ్రాకు.. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయని పోలీసు అధికారుల సాయంతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశామన్నారు.

# వినాయకుడు... పిల్లలకు మార్గదర్శకం.. ఎలాగంటే...



**హైదరాబాద్ పెన్ పవర్:**గణపయ్య అంటే పిల్లలకు చాలా ఇష్టం కదా..!మరి ఆయనకు రోజు పూజలు చేయడమే కాదు.. ఆయన్ని చూసి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయాలు ఎన్నో ఉన్నాయి. గణపతి ఎప్పుడూ ఏదో ఒకటి నేర్చుకోవడానికి సిద్ధంగా ఉంటాడు. మనం కూడా అలాగే తయారవ్వాలి. అందుకే.. పిల్లలూ ఒకసారి వినాయకుడిని తీక్షణంగా చూడండి. ఆయన్నుంచి మనం అందుకోవాల్సిన ఆదర్శవంతమైన గుణగణాలు కానుకగా ఇస్తాడు. అవన్నీ సక్సెస్ మంత్రాలే!

శివుడు ఓసారి వినాయకుడిని, అతని తమ్ముడు కుమారస్వామిని మూడుసార్లు ప్రపంచాన్ని చుట్టి రమ్మంటాడు. కుమారస్వామి వెంటనే తన నెమలి వాహనం మీద ప్రయాణం మొదలుపెడతాడు. వినాయకుడిదేమో ఎలుక వాహనం. అది వేగంగా పోలేదు కదా! కొద్దిసేపు ఆలోచించి.... వెంటనే తన తల్లిదండ్రుల చుట్టూ తిరగడం మొదలుపెడతాడు. ఎందుకు అలా చేశాడో తెలుసా? ఎందుకంటే అతని దృష్టిలో తల్లిదండ్రులంటేప్రపంచం. వాళ్లంటే ఆయనకు భక్తి, ప్రేమ, గౌరవం. సంక్షోభ సమయంలో కొత్తగా ఎలా ఆలోచించాలో.. ఈ సంఘటనలో మనకు చెప్తాడు వినాయకుడు. సమస్య దగ్గరే ఆగిపోకుండా వెంటనే దానికి పరిష్కారం కనుక్కొన్నాడు. ఇన్నోవేటివ్ గా ఉండాలని ఆయన పరోక్షంగా చెప్తున్నాడు. అంతేకాదు... మనలో ఎవరూ దేవుడ్ని చూడలేదు. కానీ, తల్లిదండ్రులే దేవుడికి ప్రతిరూపాలు. వాళ్లు మనల్ని ప్రేమిస్తారు. మనకోసం ఆరాటపడతారు. కానీ, మనం వాళ్లను నెగ్లెక్ట్ చేస్తాం. తల్లిదండ్రులను ప్రేమించండి, గౌరవించండనే సందేశాన్ని వినాయకుడు మనకిస్తున్నాడు. కాబట్టి, వినయంగా ఉంటూ జ్ఞానాన్ని పెంచుకోవాలి.

### పెద్ద చెవులు

ఎప్పటికైనా మంచి శ్రోతే.. గొప్ప జ్ఞాన సంపన్నుడు కాగలడు. ఏదైనా ఒక విషయాన్ని ఎదుటివాళ్లకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నా... ఒక విషయాన్ని సంపూర్ణంగా
నేర్చుకోవాలన్నా.. ముందు మంచి శ్రోతగా మారాలి. వినాయకుడి పెద్ద చెవులు అదే చెప్తున్నాయి. ఎవరు ఏం చెప్పినా ముందు వినాలి. అది మన దగ్గరున్న సమాచారాన్ని విశ్లేషించుకోవడానికి.. మెరుగైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుంది.

### తొండం

వినాయకుడి తొండం ఎటంటే అటు వంగుతుంది. అంటే పరిస్థితులకు తగ్గట్టుగా అడ్జస్ట్ కావాలని ఇది మనకు నేర్పిస్తుంది. పరిస్థితులకు తగ్గట్టుగా మారినవాళ్లనే విజయం వరిస్తుంది.

### చిన్న కళ్లు

చేస్తున్న పనిపైనే ఫోకస్ పెట్టాలి. అవసరం లేని విషయాల గురించి బాధపడకూడదు. ఈ విషయాన్ని చిన్నగా ఉండే వినయాకుడి కళ్లు చెప్తున్నాయి. వినాయకుడి కళ్లు కాన్సన్ట్రేషన్కి సింబల్.పెద్దగా ఆలోచించాలని, పెద్ద కలలు ఉండాలని వినాయకుడి పెద్ద తలచెప్తుంది. ఏం తిన్నా జీర్ణం చేసుకోవాలి. మంచి, చెడుని కూడా జీర్ణం చేసుకోవాలని వినాయకుడి పెద్ద పొట్ట సూచిస్తుంది. తక్కువగా మాట్లాడమని వినాయకుడి చిన్న నోరు చెప్తుంది. కష్టపడి పని చేస్తే లభించే రివార్డులే లడ్డూలు, ఆయన ముందు ఉండే ప్రసాదం.. సంతోషాన్ని, ఆహారాన్ని అందరం షేర్ చేసుకోవాలని చెప్తుంది. ఇక పెద్ద శరీరం ఉండే వినాయకుడు చిన్న ఎలుకపై ప్రయాణిస్తాడు. ఇది చిన్న ప్రాణి పట్ల కూడా గౌరవభావంతో ఉండాలని సూచిస్తుంది.

### నాయకుడు

దేవుళ్లందరిలో... వినాయకుడు ప్రత్యేకమే కాదు.. ఇండిపెండెంట్ కూడా. ఆయనకు లీడర్షిప్ క్వాలిటీస్ ఎక్కువ. గణపతి అంటే గణానికి అధిపతి, అంటే దేవుళ్ల సమూహానికి ఆయన అధిపతి! లీడర్షిప్ స్కిల్స్ ఉన్నప్పుడు లక్ష్యాలను అందుకోవడం తేలికవుతుందని ఈ విధంగా ఆయన మనకు సందేశమిస్తున్నాడు. లీడర్ షిప్ క్వాలిటీస్ ఉన్నవాళ్లే.. లక్ష్యాలను సాధించడానికి అనేక దారుల్లో ప్రయత్నించగలుగుతారు. ఏ సమస్యకైనా పరిష్కారం చూపగలుగుతారు. ఆయనకు లీడర్షిప్ క్వాలిటీస్ ఉన్నాయి. ఇది మన దారిలో ఎదురొచ్చే కష్టాలను ఎదుర్కొని గమ్యం చేరుకోవ డానికి ఉపయోగ పడుతుంది.

# వినాయకుడిని ఏకదంతుడు అని ఎందుకంటారు? ఆ విరిగిన దంతం ఎక్కడ పడిందంటే..



**హైదరాబాద్ పెన్ పవర్:**గజకర్ణుడు, లంబోదరుడు, వినాయకుడు, విఘ్ననాయకుడు, ధూమ్రకేతు, గణాధ్యక్షుడు, బాలచంద్రడు, గజానన మొదలైన పేర్లతో పాటు, గణేశుడిని ఏకదంతుడు అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ పేరుకు సంబంధించి అనేక పురాణ కథలు ఉన్నాయి. అంతేకాదు వినాయకుడి దంతం పడిన ఒక ఆలయం కూడా ఉంది. ఇక్కడ వినాయకుడి విరిగిన దంతం పడిపోయింది అని నమ్మకం. ఈ నేపథ్యంలో గణేశుడి ఏకదంతునికి సంబంధించిన ఆసక్తికరమైన పురాణకథలు అనేకం తెలుసుకుందాం..

హిందూ మతంలో ఏ పూజ తలపెట్టినా.. ఏ శుభకార్యము ప్రారంభించాలన్నా మొదట గణేశుడిని పుజిస్తారు. ఏదైనా మతపరమైన పని లేదా ఆరాధన ప్రారంభించే ముందు విఘ్నాలు ఏర్పడకుండా గణేశుడిని పూజిస్తారు. గణేశుడి ఆరాధన అత్యంత శ్రేష్ఠమైనదిగా పురాణ శాస్త్రాలలో పేర్కొనబడింది. వాస్తవానికి గజకర్ణుడు, లంబోదరుడు, వినాయకుడు, విఘ్ననాయకుడు, ధూమ్రకేతు, గణాధ్యక్షుడు, భాలచంద్రడు, గజానన మొదలైన పేర్లతో పాటు, గణేశుడిని ఏకదంతుడు అనే పేరుతో కూడా పిలుస్తారు. ఈ పేరుకు సంబంధించి అనేక పురాణ కథలు ఉన్నాయి. అంతేకాదు వినాయకుడి దంతం పడిన ఒక ఆలయం కూడా ఉంది. ఇక్కడ వినాయకుడి విరిగిన దంతం పడిపోయింది అని నమ్మకం. ఈ నేపథ్యంలో గణేశుడి ఏకదంతునికి సంబంధించిన ఆసక్తికరమైన పురాణకథలు అనేకం తెలుసుకుందాం.

### గణపతి ఏకదంతుడు ఎలా అయ్యాడు?

పురాణాల ప్రకారం పరశురాముడు గణేశుడి మధ్య జరిగిన యుద్ధమే దీనికి కారణం. ఒకప్పుడు పరశు రాముడు శివుడిని కలవడానికి వచ్చాడు. అప్పుడు అతను తలుపు బయట నిలబడి ఉన్న వినాయకుడిని చూసి తాను శివుడిని కలవాలనుకుంటున్నానని లోపలికి వెళ్లనివ్వమని అడిగాడు. అయితే గణపతి పరశురాముడిని లోపలికి వెళ్లనివ్వలేదు. దీంతో పరశురాముడికి కోపం వచ్చింది. తనను లోపలికి వెళ్లనివ్వకపోతే యుద్ధం చేయాల్సి ఉంటుందని గణేష్తో చెప్పాడు. తను గెలిస్తే శివుడిని కలవడానికి లోపలికి అనుమతించాలని చెప్పాడు. గణేశుడు యుద్ధ సవాలును స్వీకరించాడు. ఇద్దరి మధ్య భీకర యుద్ధం జరిగింది. యుద్ధ సమయంలో పరశు రాముడు తన గొడ్డలితో గణేశుడిపై దాడి చేశాడు. ఈ గొడ్డలి కారణంగా గణపతి దంతాలలో ఒకటి విరిగి పడిపోయింది. అప్పటి నుండి గణపతి ఏక దంతుడు అయ్యాడు.

### ఇతర పురాణ కథలు

ఇతర పురాణ కథనాల ప్రకారం గణేశుడి దంతం విరగడానికి కారణం పరశురాముడు కాదు అతని సోదరుడు కార్తికేయుడు. ఇద్దరు సోదరుల వ్యతిరేక స్వభావం కారణంగా శివ పార్వతులు చాలా ఇబ్బంది పడ్డారు. ఎందుకంటే గణేశుడు కార్తికేయుడిని చాలా ఇబ్బంది పెట్టాడు. అలాంటి ఒక పోరాటంలో కార్తికేయుడు గణేశుడికి గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకున్నాడు. అప్పుడు గణపతిని కొట్టాడు. అప్పుడు దంతాలలో ఒకటి విరిగిపోయాడు. అంతేకాదు మహర్షి వేదవ్యాసుడు మహాభారతాన్ని వ్రాయమని గణపతిని కోరినప్పుడు ఒక షరతు పెట్టాడని కూడా ఒక ప్రసిద్ధ కథనం. తాను మాట్లాడటం మాననని.. అంటే కంటిన్యూగా మాట్లాడతాడని అదే సమయంలో వ్యాసుడు చెప్పే మహాభారత కథను రాస్తానని చెప్పాడు. అప్పుడు గణపతి స్వయంగా తన దంతాలలో ఒకదానిని విరిచి పెన్నులా తయారు చేశాడు.

### ఎక్కడ వినాయకుడి దంతాలు పడిపోయాయంటే

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాకు 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న బర్సూర్ గ్రామంలోని ధోల్కల్ కొండలపై వందల సంవత్సరాల పురాతనమైన ఈ గణేష్ విగ్రహం సుమారు 3వేల అడుగుల ఎత్తులో ఉంది. ఇది మొత్తం ప్రపంచంలోని అరుదైన విగ్రహాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇతడిని దంతెవాడ రక్షకుడిగా కూడా పిలుస్తారు.

యుద్ధంలో పంటి విరిగిపోయింది దంతేవాడ జిల్లాలో కైలాస గుహ కూడా ఉంది. ఇదే కైలాస ప్రాంతమని, వినాయకుడికి, పరశురాముడికి మధ్య భీకర యుద్ధం జరిగిందని చెబుతారు. ఈ యుద్ధంలో గణపతి దంతం ఒకటి విరిగి ఇక్కడ పడింది. అందుకే కొండ శిఖరం క్రింద ఉన్న గ్రామానికి ఫరస్పాల్ అని పేరు పెట్టారు.

# భారీ వర్షాలపై మంత్రి సీతక్క సమీక్ష.. పశువులకు కూడా పరిహారం ఇస్తాం..

**హైదరాబాద్ పెన్ పవర్:**భారీ వర్షాల నేపథ్యంలో భాగంగా మహబూబాబాద్ ఆర్ఎన్బీ గెస్ట్ హౌస్‌లో వివిధ శాఖల అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వర్షాల ప్రభావం వల్ల రైతులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేసీఆర్ పాలనలో వరదలు వచ్చినప్పుడు .. పశువుల పరిహారం ఇవ్వలేదు.. మొదటి సారి పశువులకు సైతం పరిహారం ఇస్తున్నామన్నారు. గ్రామాల వారీగా మానిటరింగ్ కమిటీలు ఏర్పాటు చేసి.. బాధితులు అందరికీ నష్ట పరిహారం అందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. ముందు మహబూబాద్ లో రెడ్ అలర్ట్ జోన్ లేదని.. ఆ తర్వాత ఊహించని విధంగా కుండపోతగా వర్షాలు పడ్డాయన్నారు. ప్రాణ నష్టాన్ని అరికట్టడంలో ప్రభుత్వం యంత్రాంగం తీవ్రంగా శ్రమించిందన్నారు.వరద తాకిడికి రావిరాల గ్రామం నీట మునిగి.. ఆ





గ్రామ ప్రజలు సర్వం కోల్పోయారని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. వరదకు నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. వాగులు. వంకలు, చెరువులు పొంగి ప్రవహిస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.
వరద ముంపునకు నానిపోయిన ఇళ్లను ప్రభుత్వ అధికారులు గుర్తించి ఖాళీ చేయించాలని ఆదేశాలిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి స్పందించిన తీరు.. ప్రత్యక్షంగా బాధితుల బాధలు విని.. ధైర్యాన్ని కల్పించటం విశేషమని మంత్రి అన్నారు. వెంటనే ప్రాథమిక సాయం కింద సీఎం రూ . 5 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారన్నారు. గ్రామాల్లో తాగు నీరు అందించి.. అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు,

# రెండు తెలుగు రాష్ట్రాలకు బాలకృష్ణ భారీ విరాళం

### తెలుగు రాష్ట్రాలకు తీవ్ర నష్టం కలగజేసిన భారీ వర్షాలు

### బాధితులను ఆదుకునేందుకు ముందుకు వస్తున్న ఫిల్మ్ ఇండస్ట్రీ


### రెండు రాష్ట్రాలకు రూ. 50 లక్షల చొప్పున విరాళం ప్రకటించిన బాలయ్య

**హైదరాబాద్ పెన్ పవర్:**భారీ వరదల కారణంగా ఇరు తెలుగు రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ముందుకు వస్తోంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు విరాళాలను ప్రకటించారు.
తాజాగా నందమూరి బాలకృష్ణ కూడా తన వంతుగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఏపీ సీఎం సహాయనిధికి రూ. 50 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. 50 లక్షలు అందిస్తున్నానని తెలిపారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో బాధాతప్త హృదయంతో ఈ సాయాన్ని అందిస్తున్నానని



చెప్పారు. రెండు రాష్ట్రాల్లో త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. మరోవైపు రెండు తెలుగు రాష్ట్రాలకు జూనియర్ ఎన్టీఆర్ రూ. 50 లక్షల చొప్పున... సిద్ధు జొన్నలగడ్డ రూ. 15 లక్షల చొప్పున... మరో హీరో విష్వక్సేన్ రూ. 5 లక్షల చొప్పున విరాళం ప్రకటించారు.

## వాతావరణ హెచ్చరికలు : రాష్ట్రంలో మరో 2 రోజులు అక్కడక్కడ భారీ వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో రానున్న మూడు రోజుల వరకు వాతావరణ సమాచారాన్ని హైదరాబాద్ వాతావరణ కేంద్రం విడుదల చేసింది. సెప్టెంబర్ 3 ఉదయం 8 గంటల వాతావరణ పరిస్థితులను బట్టి ఈ అంచనా వేసింది. మంగళవారం, బుధవారం రెండు రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. గురువారం(ఎల్లుండి) కొన్ని చోట్ల వర్షాలు కురవవచ్చని వెల్లడించారు. సెప్టెంబర్ 3, 4 తేదీల్లో తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, గంటకు 30 నుంచి 40 కి. మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. అక్కడక్కడ భారీ వర్షాలు కూడా నమోదైయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోమవారం మధ్య విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై అల్ప పీడనం బలహీన పడింది. ఋతుపవన ద్రోని మంగళవారం సగటు సముద్ర మట్టం నుంచి జైసేల్మేర్, ఉదయపూర్, పశ్చిమ విదర్భ వద్ద ఉన్న అల్పపీడన కేంద్రం మరియు దాని పరిసర ప్రాంతాల్లోనూ రామగుండం, కళింగపట్నం మరియు అక్కడి నుంచి ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉంది. దీంతో ఉపరితల ఆవర్తనం కోస్తా ఆంధ్ర యానాం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుండి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల వరకు ఏర్పడింది.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం : ముగ్గురు హైదరాబాదీలు మృతి




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం (ఆగస్టు 30) మధ్యాహ్నం టెక్సాస్ లోని అన్నాలో యూఎస్ రూల్ 75లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన ముగ్గురు వ్యక్తులతో సహా మొత్తం నలుగురు మృతిచెందారు. కొలిన్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒకేసారి ఐదు కార్లు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతులు హైదరాబాద్ కు చెందిన ఆర్యన్ రఘునాథ్ ఓరంపాటి(27), అతని స్నేహితుడు ఫరూక్ షేక్ (30), లోకేష్ పాలచర్ల ( 28), తమిళనాడుకు చెందిన దర్శిని వాసిదేవన్ (25)గా గుర్తించారు.

# డబ్బులు బాగానే ఉన్నాయి : లక్ష రూపాయల ఖరీదైన ఫోన్ సేల్స్ భారీగా పెరిగాయి..

**హైదరాబాద్ పెన్ పవర్:**సెల్ ఫోన్..ఇది ప్రతి మనిషీ దైనందిన జీవితంలో ఓ పార్ట్ అయింది. అన్నం లేకుండా అయినా ఉంటారేమోగానీ. సెల్ ఫోన్ లేకుండా ఉండలేని పరిస్థితి నెలకొం ది.. అంతలా ఎడిక్ట్ అయ్యారు వినియోగదారులు . బిజినెస్ మ్యాన్ లు నుంచి..బిచ్చగాడి వరకు ఎవరి చేతుల చూసినా అవే.. అయితే స్మార్ట్ ఫోన్ల వాడకంపై.. అందులో ఖరీదైన స్మార్ట్ ఫోన్లు వినియోగంపై తాజా రిపోర్ట్స్ సంచలన విషయాలు వెల్లడించాయి.

మన దేశంలో లక్ష రూపాయలు, అంతకంటే ఎక్కువ ఖరీదైన స్మార్ట్ ఫోన్లు అమ్మకాలు బాగా పెరిగాయని నివేదికలు చెపుతున్నాయి. ఈ ఏడాది ఫస్ట్ క్వార్టర్ లో దాదాపు రూ. లక్ష, అంతకంటే ఎక్కువ ధర ఉన్న స్మార్ట్ ఫోన్లు 20 శాతం పెరిగాయట.

ప్రజలకు ప్రీమియం ఉత్పత్తులపై పెరుగుతున్న మోజు ఇందుకు కారణం అని చెపుతున్నాయి. ఎటువంటి ఆదాయం లేనప్పటికీ ఇంత పెద్ద మొత్తం పెట్టి స్మార్ట్ ఫోన్లను కొనడానికి ప్రజలు మొగ్గుచూపడం.. ప్రీమియం ప్రాడక్టుల వైపు పెరుగుతున్న ఆకర్షణే కారణమంటున్నారు నిపుణులు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఫోల్డబుల్స్ , కొత్త యాపిల్ ఐఫోన్ సిరీస్ రాకతో ఈ ఏడాది రెండో త్రైమాసికంలో కూడా



ప్రీమియం స్మార్ట్ ఫోన్ల కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

2021లో లగ్జరీ, లేదా సూపర్ ప్రీమియం స్మార్ట్ ఫోన్లు 14 శాతం పెరగ్గా.. 2022లో ఈ వృద్ధి 96 శాతానికి పెరిగింది.. ఇక 2023లో 53 శాతానికి పెరిగింది. ఇందులో 52 శాతం వాటాతో శాంసంగ్ సూపర్ ప్రీమియం స్మార్ట్ ఫోన్ అమ్మకాలు చేసింది.

పిల్ 46శాతంతో రెండో స్థానంలో ఉంది. ప్రస్తుతం భారతీయ స్మార్ట్ ఫోన్ మార్కెట్ లో ప్రీమియమైజేషన్ వేవ్ ఊపందుకుందని సైబర్ మీడియా రీసెర్చ్ (%జవీ=) ఫూ% ఇండస్ట్రీ రీసెర్చ్ గ్రూప్ ప్రతినిధులు చెబుతున్నారు.

# ఇండియాలో 2.75 లక్షల ఫోన్ నెంబర్లు బ్లాక్ చేసిన ట్రాయ్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఫేక్ కాల్స్..ఇప్పుడు ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరూ ఎదుర్కొంటున్న సమస్య. రోజంతా ఏదో రూపంలో స్పామ్ కాల్స్ వస్తూనే ఉంటాయి. ఫేక్ కాల్స్ ద్వారా సైబర్ క్రైమ్స్ జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఫేక్ కాల్స్ అరికట్టేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (TRAI) దృష్టి సారించింది.

ఫేక్ కాల్స్, మేసేజ్ ల వంటి సైబర్ క్రైం లను ఎదుర్కొనేందుకు లక్షల్లో మొబైల్ నంబర్లను బ్లాక్ చేసింది ట్రాయ్.వీటితోపాటు అనేక మార్కెటింగ్ సర్వీస్ ప్రొవైడర్లను కూడా బ్లాక్ చేశారు. రిజిస్టర్ కానీ టెలిమార్కెటర్లు నకిలీ కాల్స్ , మేసేజ్ కోసం ఉపయోగించే 2లక్షల 7వేల మొబైల్ నంబర్లను గుర్తించి %ు=ూ×% బ్లాక్ చేసింది. పెరుగుతున్న ఫేక్ టెలిమా ర్కెటింగ్ సమస్య గురించి ట్రాయ్ .. యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లను హెచ్చరిస్తూనే వస్తుంది. ఈ మొబైల్ నంబర్లతో పాటు మార్కెటింగ్ సర్వీస్ ప్రొవైడర్లను కూడా బ్లాక్ లిస్ట్ చేసింది.

**అక్టోబర్ 1 నుండి ట్రాయ్ కొత్త నిబంధనలు**

అక్టోబర్ 1 నుంచి ట్రాయ్ కొత్త నిబంధనలు అమలు చేయనుంది. కొత్త నిబంధనల ప్రకారం వైట్ లిస్ట్ అనుమతి లేకుండా టెలి మార్కెటర్లు URL లు లేదా లింక్ మేసేజ్ లను కస్టమర్లకు పంపకుండా నిషేధిస్తుంది. టెలిమార్కెటింగ్ ఛానల్ దుర్వినియోగం కాకుండా.. ఈ చర్యలు చేపడుతుంది.

**2024లో గణనీయంగా స్పామ్ కాల్స్**

2024 మొదటి ఆరు నెలల్లో స్పామ్ కాల్స్ భారీగా పెరిగినట్టు ట్రాయ్ తెలిపింది. జనవరి నుంచి జూన్ మధ్య కాలంలో అన్ రిజిస్టర్డ్ టెలిమార్కెటర్లపై 7.9 లక్షల పైగా ఫిర్యాదులు నమోదు అయ్యాయి. దీంతో ఆగస్టు 13,2024 న అన్ని యాక్సెస్ ప్రొవైడర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. PRI, SIP లేదా ఇతర టెలికాం ఉపయోగించు కుంటున్న అన్ రిజిస్టర్డ్ సంస్థల నుంచి ప్రచార వాయిస్ కాల్స్ లను తక్షణమే నిలిపివేయాలని సూచించింది.

## అయ్యో పాపం : భారీ వర్షాలకు కళ్ల ముందే కూలిన ఇల్లు



**కామారెడ్డి పెన్ పవర్:**భారీ వర్షాలు, వరదలు సామాన్యుల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నాయి. ఇప్పటికే వరదలకు కొన్ని ఇళ్లు కొట్టుకుపోగా.. ఇప్పుడు కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిపోతున్నాయి. అలాంటి ఘటనే కామారెడ్డి జిల్లాలో జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే..

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం భవానీపేట గ్రామంలో భారీ వర్షాలకు వడ్ల సత్తయ్య, ఈశ్వరయ్యకు చెందిన ఇల్లు కూలిపోయింది. ప్రమాదకరంగా ఇల్లు ఉండటంతో.. ఇంట్లోని వారు బయటకు వచ్చేశారు. దీంతో ప్రాణ నష్టం తప్పింది. ఇల్లు కూలిపోవటం వీడియోలో రికార్డ్ అయ్యింది.